# పోటీ దెబ్బ

బజారు ఉత్తర దక్షిణాలుగా ఉంది. ఎర్రటి కంకర గాలి కెగిరిపోయి ఎప్పుడో పరచిన రాళ్ళు బయటపడ్డాయి. దానితో ప్రక్క చెరువూ, మరో పక్క పూరూ ఉన్నాయి. చెరువంత పెద్దదీ కాదు — చిన్నదీ కాదు. అక్కడక్కడ అప్పుడే విచ్చుకుంటున్న కమలాలు నవిరిచిప్పని ఎండల్ని చూడ దానికి ముచ్చటగా కనిపిస్తున్నాయి.

పొద్దు బారెడెక్కింది. తుంపులు తుంపులుగా ఎవరో సర్ది పెట్టినట్టు మేఘాలు ఆకాశం తూర్పు భాగమంతా పరచుకొని ఉన్నాయి. తూర్పు చివర కావటంతో చెరువు కవతల తెల్లని మంచు పొరలు కిందకు దిగుతున్నట్టు కనిపిస్తున్నాయి. పూరులో మాత్రం వాతావరణం నిర్మలంగా ఉంది. చెరువులో నీటి మట్టం చాలావరకు తగ్గింది. అప్పుడే ఎక్కడి నుండో వచ్చిన కొన్ని కొంగలు చెరువుల వెల్లిగా వాలాయి.

చెరువు పక్క బజారు పొడవునా అక్కడక్కడ వేప చెట్లున్నాయి. ఒక చివర మాత్రం రెండు చింత చెట్లు ఒకదాని ప్రక్క మరొకటి ఉన్నాయి. 'జోడు చింత లవి' జనమంతా వాటిని పిలుస్తారు. ఆ చింతలకు ఎదరలో బజారు కివతల వైపు పకీరయ్య గారి మేడ ఉంది. మహాడంతస్తుల భవనం అది. దాని చుట్టూ మహాడ గుండ్రంలో ఆరతాడెత్తు ప్రహారీగోడ ఉంది. ట్రంకెం డ్ వెడల్పులో దానికి పెద్ద దారీ, అటూ, ఇటూ రెండు ఇనుప గేట్లూ ఉన్నాయి.

మహాడెకరాల వైశాల్యంలో మధ్యగా ఉన్న మేడా, ఒక దరిని వడ్ల కొట్టూ, మరో దరిని పనుల చావడి గేటులో ఉండి చూస్తే స్పష్టంగా కనిపిస్తాయి. పూర్వకాలంలో కట్టిన భవనం అవటం చేత, ఇటివలే పకీరయ్య గారు కూడా చనిపోవటం చేత చూసే వారికి దానిలో మనుషులుంటున్నారా, లేదా అన్న అనుమానం వస్తుంది.

కానీ అందులో మనుషు లుంటారు —

పనుల సీజనులో పకీరయ్యగారి పెద్దబ్బాయి ఉంటాడు. ధాన్యమంతా వడ్ల కొట్లలో పోసి వాటికి పెద్ద సైజు తాబేలు ప్రమాణంలో ఉండే తాళాలు వేసి, కాపలా మనుషుల కప్పగించి పట్టణం పోతాడు. ఆ గ్రామానికి బారుగా ఉండే జీపు వచ్చిందంటే పకీరయ్య గారి పెద్దబ్బాయి వచ్చాడని అక్కడి వాళ్ళంతా అనుకుంటారు. ఆ జీపు చేలల్లోనూ, డొంకల్లోనూ తేలిగ్గా దార్లి పోతుంది. దాన్ని పకీరయ్యగారి పెద్దబ్బాయే డ్రైవ్ చేస్తాడు.

పంటల సీజనుల ఆయన భార్యా, పదేళ్ళ కుమార్తె కూడా వెంట వస్తారు.

అందరికంటే పైగా ఉండే పకీరయ్యగారి పెద్దబ్బాయిని అక్కడి వారంతా బాబుగారనో, దొరా, అనో పిలవటం అలవాటు. ఆయన అసలు పేరయితే రామకృష్ణ పరమ హంస. దాదాపు అక్కడి వాళ్ళకా పేరు తెలీదు. పకీరయ్యగారి పెద్దబ్బాయనే చెప్పుకోవటం.

మనిషి కాస్త ఎర్రగానే ఉంటాడు. శరీరం నిండా దట్టమైన రోమాలుంటాయి. కనుగుడ్లు లావుగా విశాలంగా ఉన్నట్లు కనిపిస్తాయి. వాస్తవాని కవి అంత విశాలంగా మాత్రం ఉండవు. కళ్ళ చుట్టూ ఉండే చర్మం వదులుగా ఉండటంతో తెల్లగుడ్లు స్పష్టంగా కనిపిస్తాయి. ముక్కు మాత్రం బారుగా ఉండి కొనభాగం కాస్త వంగినట్టు కనిపిస్తుంది. ముక్కుకు కింద గుబురుగా ఉండే మీసాలు ముఖానికి గంభీరతను తెచ్చి పెట్టాయి. మనిషి కాస్త లావుగా కూడా ఉంటాడు.

ఆయన భార్య సునీత మాత్రం సన్నగా పొడుగ్గా ఉంటుంది. నిండుగా ఉండే రంగు చీరెలు కట్టడం ఆమెకు ఇష్టం! ఎప్పుడూ ముదురుగా ఉండే ఎరుపూ, ఆకుపచ్చా, నీలం రంగు చీరెల్నీ జాకెట్లనీ వాడుతుంది. ఎరుపూ, ఆకుపచ్చ రంగుల కంటే నీలం రంగు గుడ్డల్లో ఆమె అందం మరింతగా కొట్టవచ్చినట్టు కనిపిస్తుంది. మనిషి కూడా అలాగే ఎప్పుడూ అటూ, ఇటూ చురుగ్గా తిరుగుతూ పని మనుషుల మీద కేకలేస్తూ హడావుడి చేస్తుంది.

పనులు ముగించుకుని వారు పోయాక పకీరయ్య గారి చిన్నబ్బాయి నెలకు రెండు సార్లన్నా స్నేహితులతో, అప్పుడప్పుడు అమ్మాయిలతో ఆ భవంతిలో దిగుతాడు. తాగుతూ, తందనాలాడుతూ ఒకటి రెండు రోజులు గడిపి వెళ్ళిపోతాడు. విడిగా అయితే పని మనుషులే ఆ భవంతిని కనిపెట్టుకు పడి ఉంటారు...

ఎప్పుడూ ఎవరో ఒకరుంటున్నా ఆ భవంతి వెలితిగానే, ఎవరూ ఉండటం లేదన్నట్టే కనిపిస్తుంది.

ఇప్పుడా భవనం ముందు బారుగా ఉండే జీపు ఆగి ఉంది. భవనం రెండో అంతస్థులో రామకృష్ణ పరమహంసా, ఆయన భార్యా చిక్కటి టీని మెల్లిగా సిప్ చేస్తూ ఏదో కబుర్లు చెప్పుకుంటున్నారు.

కింది అంతస్థులో పనిమనిషి నీటి బక్కెట్టును పక్కనే పెట్టుకుని ఎర్రటి గచ్చు నేలను తడిగుడ్డతో తుడుస్తోంది. తడి నేలలో ఆమె ప్రతిబింబం కాస్త స్పష్టంగానే కనిపించటంతో, కిందో పనిమనిషి పైన మనిషి కదులుతున్నట్టే కదులుతూ వింతగా ఉంది.

ముఠా మేస్త్రి రంగయ్య కూతురు ఆరకోడిని ఒక చేతో పట్టుకుని మరో చేతిలోని సంచిలో ఆలుగడ్డల్నీ పండిన టమోటాల్నీ వేసుకుని పై అంతస్థుకు పోయే మెట్ల మీద నిలబడి ఉంది. అంతకు ముందే రామకృష్ణ పరమహంస రంగయ్య కూతురుతో ఒక కోడిని పట్టుకు రమ్మన్నాడు. భవంతి కో పక్క ఆయన పెద్ద పాలేరు కత్తిని నూరుతూ కోడిని కోసేందుకు ఉద్యుక్తుడవుతున్నాడు.

ఇంతలో బిలబిలమంటూ వంద మందికి పైగా జనం గేటును బార్లాగా తీసి లోపలి కొచ్చారు. వారలా రావటంతో పెద్ద పాలేరు కత్తి నూరటం ఆపి అలాగే నిలబడ్డాడు. అప్పటికే టీ పూర్తి కావటంతో మధ్య అంతస్తు నుండే లోపలికి జొరబడ్డ జనాన్ని రామకృష్ణ చూశాడు. ఏటవాలుగా సూర్యకాంతి పడి అక్కడి కొచ్చిన జనం తలలు ఆయనకు వింతగా కనిపించాయి. కొన్ని తలలమీద జుట్టు లేదు. ఖురి కొన్ని తలల మీద ఉన్నా చీకిపారేసిన తాటి గింజ చానాళ్ళు ఎండలో ఉంటే ఎలా తెల్లగా పీచురేగి ఉంటుందో అలా కనిపిస్తుంది. అందులో కొందరు యువకులు కూడా ఉన్నట్టు కనిపిస్తున్నారు. వారి జుట్టు మాత్రం కాస్త సంస్కారంతో ఒక దరికి దువ్వబడి ఉంది. కొందరి తలలకు తల గుడ్డలున్నాయి. వారి తలలు లావుగా, కింద సన్నగా ఉన్న వారి శరీరాల మీద వింతగా కనిపిస్తున్నాయి.

'ఏమిట్రా పనిమీదొచ్చారు?' కేక విని అంతా ఒక్కసారి పైకి చూశారు. అలా పైకి చూసిన వారి ముఖాల వంక మరోసారి రామకృష్ణ పరిశీలనగా చూశాడు. చాలామంది తమ చేలల్లో కూలీ నాలి చేసుకుంటూ కాలం గడిపే మనుష్యులే. వారికి ముందు వడ్రంగి భద్రయ్య కూడా కనపడే సరికి రామకృష్ణకు పదిపాళ్ళు ఆశ్చర్యమూ తొంభై పాళ్ళు ఆగ్రహమూ కలిగి గబగబా మెట్లు దిగి కిందికి వచ్చాడు. ఆయనలా కిందకు రాగానే అక్కడికొచ్చిన కూలి జనమంతా ఏమంటాడో అన్నట్టు అన్నది వినపడుతుందో లేదో అన్నట్టు రెండడుగులు ముందుకు వేశారు. వారలా ముందుకు రావటం తనను చూసి ఒదిగి ఒక దరిని నిలబడక పోవటమూ గమనించే సరికి రామకృష్ణకు మరింత ఆగ్రహం వచ్చింది.

వడ్రంగి భద్రయ్య వంక సూటిగా చూస్తూ —

"ఎందుకురా ఇలా వచ్చారు?" అంటూ అడిగాడు.

"అదే బాబు గారూ! కూలి సంగతి" భద్రయ్య మెల్లిగా నసిగాడు.

'మొన్ననే చెప్పాగా' రామకృష్ణ పెద్దగా అరిచాడు.

"అది న్యాయం కాదు బాబూ!"

"అది న్యాయం కాదూ! న్యాయమంటే అర్థం తెలుసా మీకు" వ్యంగ్యంగా అనేసరికి —

'తెలీదు. కానీ జరిగిన అన్యాయానికి మాత్రం పూర్తి అర్థం తెలుసు'

ఆ మాటలన్న కుర్రవాడి వంక రామకృష్ణ చూశాడు. సన్నగా పొడుగ్గా ఉన్నాడు. పైజామా, లాల్చీ వేశాడు. ఏ మాత్రం తొణక్కుండా అతని నోటి నుండి గంభీరంగా వచ్చిన ఆ మాటలు రామకృష్ణకు మరింత ఆవేశాన్ని తెచ్చిపెట్టాయి.

బొలిముంత
నాగేశ్వరరావు

ఇంతనుండి కూడటానికీ, ఇలా వడ్రంగి భద్రయ్యను ముందు పెట్టుకుని తన భవంతికి రావటానికీ అక్షరాలా ఆ కుర్రవాడే కారణమనే విషయాన్ని ఆయన కనిపెట్టి కాస్తంత తమాయించుకున్నాడు.

"ఇది అన్యాయమంటావా?"

"మీరే ఆలోచించండి..."

"ఏంటాలోచించేది — అసలు మీరింతమంది ఇక్కడికెందుకొచ్చారు?"

"ఈ విషయంలో మీరు చెప్పే న్యాయాన్ని వినేందుకు. భద్రయ్య మాపాడు నెలల క్రితం, సమానమైన విలువగా మాపాడు బూతుల్ని సమర్పించాడు. మేందు మేందు ఆవే విలువల్ని తను క్రితం కూడా సమర్పించి సరిపెడతారేమోనని తెలుసుకునేందుకు వచ్చారు. ఎలా రాండలో తప్పలేదు లెండి" ఆ కుర్రవాడి మాటలు రామకృష్ణ అహాన్ని పూర్తిగా దెబ్బతీశాయి. ఎదుటి వ్యక్తి చదువుకున్న వాడూ, మందిమందిని వెంట బెట్టుకున్నవాడూ అవటంతో ఆవేశంగా ప్రవర్తించ గూడదని మరోసారి గ్రహించుకున్నాడు. అయినా లోపల ఉడికిపోతూంది.

తన చేలో పనులు చేసుకొనేవాళ్ళు, తను కూలిస్తే బతికేవాళ్ళు. తన దయా భిక్ష కోసం అర్రులు చాచేవాళ్ళు. తను గట్టిగా కేకలేస్తే గడగడలాడి పోయే వాళ్ళు. తను ఎదురుపడితే ఒదిగొదిగి తొలగి పోయే వాళ్ళు. తక్కువ రకం జనం— అలగా జనం ఈరోజు అంతా ఒకట్టై, ఎవడో ఒకడు— వడ్రంగి భద్రయ్య సమస్యను తీసుకుని, చదువుకున్నాడేమో— ఆ గొట్టాంగాడి మాటలు విని ముందు కొచ్చి, ధైర్యంగా నిలబడి, రెండు కాళ్ళ మీద నిటారుగా నిలబడి న్యాయమనే పదాన్ని నోట్లో పెట్టుకుని తననే ఎదురుగా నిలదీసి, నిలబెడతారా?

స్కౌండ్రల్స్— ఎంత ధైర్యంరా మీకు. ఒక్క రయ్యా గారి భవంతి ముందు వ్యవహారం టౌన్ పోలీసులు— ప్రభుత్వంతో వ్యవహారమని తెలీదురా మీకు. ఉండండి!' లోపల అనాలని ముందుకూ వెయ్యబోయి కాస్త ఆగిపోయేడు. కళ్ళల్లో ఎరుపు జీరలు తొంగి చూశాయి.

ఈ లోగా రామకృష్ణ భార్య మెట్లు దిగివచ్చి కోడినీ సంచినీ అలాగే పట్టుకు నిలబడ్డ మనిషిని చూసి. "చూసిపోయి వాడికివ్వవే—కోస్తాడు" అంది. ఆ పిల్ల చేతిలో ఉన్న సంచిని తీసుకుని అందులో ఉన్న కాయల్ని దుంపల్ని చూసి వంట గదికి తీసుకుపోయింది. రామకృష్ణ భార్య మాటల్ని విని గిర్రున వెనుదిరిగి హాలులోకి వచ్చాడు. పక్క ద్వారం గుండా సమీపించి పాలేరును కేక వేశాడు. వాడు పరుగెత్తుకుంటూ మెట్ల దగ్గర కొచ్చి నిలబడ్డాడు. అలా వచ్చిన వాడి వంకకు తిరిగి "పోయి మరో నాలుగు కోళ్ళను పెద్ద వాటిని పట్టుకురా" అన్నాడు.

వాడు కత్తిని అక్కడే మెట్ల మీద పెట్టి బయటికి పోయాడు. తూర్పు పాలమన్న చావిడిలో అరవై డబ్బై దాకా కోళ్ళు ఉన్నాయి. ఆ చావిడి లోనే ఒకదాని మాటా మేస్త్రి రంగయ్య కూడా కాపురముంటున్నాడు. ఇక్కడున్న కంది, అంటి చెమా మొదలైన మొక్క పంటలకు కాలి ఉండటమే కాకుండా, కూలీ నాలీ చేసుకుంటూ, కోళ్ళను పెంచుతూ, అవసరమయినప్పుడల్లా వాళ్ళకి పంపుతూ ఉంటాడు. ఇప్పుడిక్కడికి పోయి రావాలంటే హీనంగా గంటన్నా పడుతుంది.

ఎలా నిర్లక్ష్యం చేసి, ఏ సమాధానమూ చెప్ప కుండా లోనికి పోయిన రామకృష్ణ మీద అక్కడి మనుష్యులకు కాస్త కోపం వచ్చింది. ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు.

వారి నుద్దేశించి పైజామా వేసుకున్న కుర్ర వాడు "మనం వూహించినట్టుగానే చాలా తొందర్లోనే విషయం రెండో రంగానికి చేరింది" అన్నాడు.

'అంటే...' భద్రయ్య పక్కనే ఉన్న ఒక బక్క తల మనిషి ప్రశ్నించాడు.

"మరేం లేదు. ఇప్పుడాయన పోలీసులకు ఫోన్ చేశాడు. ఓ గంట కూడా తిరక్కుండా జీపులో తుపాకు లేసుకు పోలీసులు వస్తారు. ఆ తర్వాత తెలి యందేముంది" అన్నాడు.

'అన్యాయం' మరలా బక్కతల మనిషే అన్నాడు.

భద్రయ్య హృదయం ఒక్కసారి చలించింది. చిరుచెమటలు పట్టాయి. తన సమస్యకు ఇలాంటి జవాబ్ని పోలీసుల లాఠీలకు అప్పజెప్పటం అతని కేదో భయంకరంగా తోచింది. అతని మనసులో క్రితం జరిగింది మెరుపులా మెరిసింది.

## 2

నాలుగు నెలల క్రింత సంగతి—

రామకృష్ణ పరమహంస పంపగా అతని పెద్ద పాలేరు భద్రయ్య ఇంటి ముందు నిలబడ్డాడు. రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి భూమి ఇంకా బురదగానే ఉంది. మనుషుల తొక్కిడికి ప్రక్కవీధుల్లో మెట్లు పడ్డాయి. జనమంతా జాగ్రత్తగా ఆ మెట్లలోనే అడుగులు వేసుకుంటూ తిరుగుతున్నారు. సైడుకాల్వల్లో నీరు ఇంకా అక్కడక్కడ అలాగే ఉంది.

భద్రయ్య ఇంటిచుట్టూ నీరే—

ఒక నిలువు తాటిబద్ద చుట్టూ వాసాలు దించి, నాలుగు వైపులా నాలుగు కాలి గుంజలతో, తాటాకు

ఇది ఎప్పుడు సేవించాలంటే?



ఎండగా వున్న రోజులలో...

మీ శరీరంలో మంటలు రేగుతున్నట్టుగా ఉన్నప్పుడు..
మీకు పదేపదే దాహంగా ఉన్నప్పుడు...
మీకు బాగా అలసటగా ఉన్నప్పుడు...
మీకు ఆందోళనగా ఉన్నప్పుడు...

అప్పుడు మీరు
షర్బత్ రూహ్ అఫ్జా సేవించండి.

రూహ్ అఫ్జా శరీరంలోపల చల్లదనం కలిగించే 16 మూలికలతోనూ, పండ్ల రసంతోనూ తయారు చేయబడిన అపూర్వమైన షర్బత్. ఇది త్రాగితే ఉత్సాహంగా ఉంటుంది. దాహం తీరుతుంది. గాబరా తగ్గుతుంది.

రూహ్ అఫ్జా పాలల్లోను, మజ్జిగలోను ఐస్ క్రీమ్ లోను కూడా కలిపి ఆనందంగా ఆస్వాదించదగిన షర్బత్.

రూహ్ అఫ్జా షర్బత్ బాటిల్ ఈ రోజే కొనండి.

Hamdard

షర్బత్
రూహ్ అఫ్జా

వేసవి రోజుల్లో అందరికీ అవసరమయింది. అందరికీ నచ్చేది.

HD-4955 Tel.

తడికెలతో, ఎండిన అరిటాకు సొరుగుపైన కప్పుగా ఇల్లు పూర్తయింది. దాని ముందు గుర్రం పాకలాంటిది చిన్న ఇల్లు మరొకటి ఉంది. అందులో నే భద్రయ్య వ్యవహారమంతా.

"అయ్యగారు ఉన్నపళంగా ఎంటేసుకు రమ్మన్నారు."

"ఏంటబ్బా పని."

"ఏంటో నాకు సెప్పలా"...అది సరేగాని భద్రయ్యగోరూ—ఇంటి సుట్టూ ఈ నీరేంటి—ఈ మురుగేంటి—అయ్యగారి కుక్క కూడా కాసే పుండలేదయ్యా ఈడ."

ఆ మాటలు పాలేరనగానే భద్రయ్య నవ్వి—"అయ్యగారి కుక్కల సంగతలా ఉంచరా—వూరకుక్కలు కూడా ఇక్కడుండవు. వానాకాలమొస్తే చాలు, మా పనంతా ఇంతే—అసలే పల్లం—అందులో బంజరు భూమయ్యె" అన్నాడు.

"సరే—నాను పోతన్నా! ఎంటనే వచ్చెయ్!" అని పాలేరు వెనక్కి తిరిగాడు.

"ఉండుండు, నేనూ వస్తున్నా!" భద్రయ్య కూడా పాలేరును వెంబడించాడు.

* * *

సన్ గ్లాసు పరిచిన రోజ్‌వుడ్ టీపాయ్ మీద కింగ్‌సైజ్ సిగరెట్ పెట్టెలు రెండు ఒకదాని మీద ఒకటి పెట్టి ఉన్నాయి. వాటి ప్రక్కనే అష్ ట్రే ఉంది. టీపాయ్ చుట్టూ అయిదారు కుర్చీలు ఒక క్రమ పద్ధతిలో కాకుండా అటూ, ఇటూ ఇష్టం వచ్చినట్లు వేసి ఉన్నాయ్. కారణం—బహుశా వాటి అవసరం అక్కడ అంతగా లేకపోవటమే. భద్రయ్య వాటికి కాస్త దూరంగా, హాలు ఒక స్తంభం దగ్గర నిలబడ్డాడు. పాలేరు పైకి పోయి రామకృష్ణ పరమహంసతో భద్రయ్య వచ్చిన సంగతి చెప్పాడు.

ఆయన పంచ రంగుల పూల లుంగీ ఒకటి మొలకు చుట్టుకుని, చిన్నసైజు కండువా ఒకటి పైన వేసుకుని మెట్లు దిగి వస్తూ భద్రయ్య వంక చూసి చిరునవ్వు నవ్వాడు. మనిషి కడిగిన ముత్యంలా ఉన్నాడు.

శరీరానికి పట్టిన కండలు మెరుస్తున్నాయి. వచ్చి రావటంతోనే సిగరెట్ ఒకటి ముట్టించాడు. ఒకకుర్చీలో కూర్చునిపొగ గట్టిగా పీల్చి గాలి లోకివదిలి "ఏం భద్రయ్యా!" అన్నాడు. పొగ వదలటానికీ, భద్రయ్యను పిలవటానికీ అక్కడ సంబంధం లేకపోయినా, పొగ వదిలాకే 'భద్రయ్యా' అంటూ పిలిచాడు.

అప్పటిదాకే పిలుపుకోసం అర్రులుసాచే భద్రయ్య, "ఏం బాబుగారూ!" అంటూ ఒక్కసారి బదులిచ్చాడు.

"నీతో పని తగిలిందోయ్!"

"నాతోనా బాబుగారూ!"


"అవును, నీతోనే!"

"ఏమిటో సెలవీయండి!"

"మరేం లేదు. రెండు డ్రాయర్లు, ఎనిమిది కుర్చీలూ మంచి రోజ్ ఉడ్‌తో చేయాలి. ఎలా చేస్తావో, ఏం చేస్తావో నాకు తెలీదు. పూర్తి కాగానే కూలీతో సహా ముట్టజెపుతాను."

"కొయ్య కొంటానికైనా. .."

"చెప్పానుగా—అరువు చేసుకుంటావో, కరువుపడ్డ



చేస్తావో నా కనవసరం—"

"అన్నీ తెలిసే బాబుగారలా అంటే. . .ఇక నేనుగా. . ."

"ఏమీ చెప్పనక్కర లేదు. ముందు పని కానియ్."

భద్రయ్య కాసేపు శిలా ప్రతిమలా నిలుచుండి పోయాడు. ఏం చెప్పాలో తోచటం లేదు. టింబర్ డిపోల వాళ్ళంతా ఎరిగిన వాళ్ళే. ఎవరో ఒకళ్ళు అరువిస్తారు. ఫలానా దొరగారి పనంటే కాదనరు. కానీ అవి చేసే రోజుల్లో సంసారం సాగే దెలా అనేదే సమస్య. కరువున పడటం ఖాయం. ఏదో ఒక విధంగా రోజుల్ని నెట్టి పని ముగిస్తే కూలీ బాగానే గిట్టుతుంది. అసలే పనులు లేని రోజులు.

అప్పటి సమస్యకు పరిష్కారం ఏమిటనే విషయం మీద భద్రయ్య మనసు చాలా చురుగ్గా పని చేసింది. అతని వూహా పథంలో విచిత్రమైన ఆకారాలు ఒక దాని వెంట మరొకటి వెలిసి మాయమయ్యాయి.

మొదటి సారిగా పరంధామయ్యగారి ఇంటి గోడ మెదిలింది.

దాని మీద ఎన్నాళ్ళ నాడో అతికించబడి ఇప్పటికీ చిరక్కుండా ఉన్న ఒక సినిమా పోస్టర్ మెదిలింది. ఆ సినిమా పోస్టర్ అడుగు భాగంలో 'సత్యహరిశ్చంద్ర' అక్షరాలూ, అక్షరాలకు పైన సదరు సత్యహరిశ్చంద్రుడు కుండ భుజాన పెట్టుకుని నల్లటి గుడ్డలు కట్టుకుని, కర్ర చేత్తో పట్టుకుని ఏడుస్తూ నిలబడటం మెదిలింది.

ఆ తరవాత చంద్రమతి మెదిలింది.

చంద్రమతి స్థానంలో తన భార్య మెదిలింది.

బంగారపు తాళి బొట్టూ, పసుపు కొమ్మూ ఒక దాని వెంట ఒకటి మెదిలాయి.

ఆ వెంటనే భద్రయ్య ముఖంలో మందహాసం మెరిసింది వెంటనే.

'అలాగే లెండి బాబుగారూ! తమరు మరలా ఎప్పుడొస్తారు?' అన్నాడు.

'రెండు, మూడు నెలల్లో" ముక్తసరిగా అని సిగరెట్ చివరి దమ్ము పీల్చి యాష్ ట్రేలో దాన్ని గట్టిగా కుక్కాడు.


భద్రయ్య మెట్లు దిగి బజారున పడ్డాడు.

జోడు చింతల కింద ఎవరో కుర్రవాళ్ళు కబుర్లు చెప్పుకుంటున్నారు.

## 3

అడపా, దడపా చిల్లర పనులు చేసుకుంటూ భద్రయ్య మూడు నెలల్లో పని ముగించాడు. పాలేర్లూ, భద్రయ్యా కలిసి వరండాలో పెట్టిన రెండు డ్రాయర్ల వంకా ఎనిమిది కుర్చీల వంకా రామకృష్ణ పరమహంస తృప్తిగా చూసుకున్నాడు. నల్లని రోజ్‌వుడ్ పోలిష్ చేయబడి నిగనిగా మెరుస్తూంది.

భద్రయ్య కళ్ళు ఆశగా రామకృష్ణ పరమహంసను చూస్తూ అలాగే రెప్పకూడా వాల్చకుండా ఉండి పోయాయి. ఆ కళ్ళ వెనక ఉన్న అతని పేద మనసు రామకృష్ణ పరమహంస చేయబోయే గొప్ప వితరణని తలపోస్తూ మురిసి పోతుంది. ఇంతలో గేటు దగ్గర లారీ చప్పుడయింది. ఆ లారీ తమదే అని తెలుసుకుని పాలేర్లు గబగబా పోయి గేట్లు తెరిచారు. లారీని




చూసిన రామకృష్ణ వడ్ల కోసం తనే రమ్మన్న సంగతి గుర్తు చేసుకుని "సమయానికి పూర్తి చేశావయ్యా భద్రయ్యా" అంటూ అర్థం కాని నవ్వు ఒకటి నవ్వి మెట్లు దిగి గేటు దాటి లోపలి కొచ్చిన లారీ దగ్గరికి చేరాడు. లారీ ఆగింది. డ్రైవర్ దిగి రామకృష్ణకు నమస్కారం చేసి ఒక దరిగా నిలబడ్డాడు. మూటా మేస్త్రి రంగయ్యకూడా ఆ సమయానికి అక్కడే ఉన్నాడు. వడ్ల కొట్టు తెరిచి నలుగురు పని మనుష్యుల్ని పిలిచి, ఒక ఇరవై బస్తాల్ని లారీ ఎక్కించాడు. తరవాత రెండు డ్రాయర్లనీ, ఎనిమిది కుర్చీలు కూడా అదే లారీ మీద ఎక్కించి కదలకుండా మెసులతో గట్టిగా కొట్టారు. అలా కుర్చీల్నీ డ్రాయర్లనీ లారీమీదకు చేర్చటంలో భద్రయ్య కూడా సాయం చేశాడు. కదలకుండా కట్టకపోతే తను పెట్టిన పోలిష్ దెబ్బ తింటుందనీ జాగ్రత్తగా తోలుకు పొమ్మనీ డ్రైవర్‌కు మరీ మరీ చెప్పాడు. ఈలోగా రామకృష్ణ పరమహంస లోనికి పోయాడు లారీ బయటికి పోయింది. పాలేర్లు ఎక్కడి వాళ్ళక్కడ సర్దుకున్నారు. భద్రయ్య కాస్సేపు శిలాప్రతిమలా అక్కడే నిలబడుండి పోయాడు. ఎంత సేపటికీ రామకృష్ణ బయటికి రాలేదు. అప్పటికీ తను వచ్చి నాలుగ్గంటలయ్యింది. కడుపులో ఆకలి మండుతుంటే మరలా వచ్చి అడగవచ్చులే అనుకుని భద్రయ్య భారంగా అడుగులు వేసుకుంటూ బయటికిపోయాడు. బయటికి పోయే భద్రయ్యకు కరణంగారు ఎదురయ్యారు.

పొద్దు పడమటికి చేరింది. జోడు చింతల క్రింద వూరిలోని కుర్రవాళ్ళంతా చేరి పిచ్చాపాటి చెప్పుకుంటున్నారు. వరండాలో పడక కుర్చీలో రామకృష్ణ పరమహంస కూర్చుని సిగరెట్ త్రాగుతూ మూటా మేస్త్రి రంగయ్యతో ఏదో మాట్లాడుతున్నాడు. వడ్లకొట్టుకూ, భవంతికీ మధ్యలో బయలుగా ఉన్న చోట పాలేరు ఎండిన తుమ్మ కొయ్యల్ని పెళ్ళగిస్తున్నాడు.

భద్రయ్య లోనికిపోయి ముందా మెట్ల మీద రామకృష్ణ పరమహంసకు కాస్త దూరంగా చతికిల పడ్డాడు. అలా కూర్చున్న భద్రయ్య కేసి మూటా మేస్త్రి రంగయ్య తిరిగి — "ఏమిటి భద్రయ్య గారూ — ఏమిటి దొచ్చారు?" అన్నారు.

"చేసిన పనికి తెమ్మలు చెప్పి డబ్బులు పట్టుకు పోదామని. మళ్ళా బాబుగారు పట్నం పోతే ఎప్పటికో గాని తిరిగి రారు." భద్రయ్య చిన్నగా నవ్వుతూ అన్నాడు.

ఆ మాటలు వినాక రామకృష్ణ పరమహంస రంగయ్య వంక ఓరగా చూశాడు. రంగయ్య సకిలించి—"ఇదేనా భద్రయ్యగారూ—పాత దిబ్బల మీది తుమ్మ చెట్లు కొట్టుకు పోయావంటే ఏది" అంటూ అడిగాడు.

భద్రయ్య కా సమయంలో ఆ ప్రశ్న ఎందుకడిగారో తెలియక పోయినా—"నాటి మా చిన్న పాప కాపురానికెళ్ళేటప్పుడు పుచ్చిపోయి ఎండిపోయింది. అందుకని ఒక కాపురంలో కావాల్సి చిన్న 'పీక' ఉంటే కొట్టాను" అంటూ జవాబిచ్చాడు.

"ఎవరి నడిగి కొట్టావ్?" రామకృష్ణ పరమహంస ఒక్కసారి కూర్చున్న వాడల్లా లేచి ఆగ్రహంగా అడిగాడు.

"ఎప్పటి సంగతండీ బాబూ?" భద్రయ్య అయోమయంగా అడిగాడు.

"నాలుగు నెలల క్రితమే కావచ్చు." మరలా రామకృష్ణ కేకేశాడు.

"అవి వూరుమ్మడి దిబ్బలు. నేనీ, వాడనీ— మీరు మరితే వాళ్ళే అవసరమైనవి కొట్టుకు పోతున్నారుగా!" భద్రయ్య అడిగాడు.

"ఎవరన్నారయ్యా వూరుమ్మడి దిబ్బని— మీరు అనుకుంటే సరిపోతుందా?" రామకృష్ణ మరలా ఆవేశంగా అన్నాడు.

"ఈ మాట ఇంతకోసట నేమిటి బాబూ—ఎప్పటి నుండో జరుగుతుంది గదా."

"నోరు మూయ్యరా ఇక్కి — మాక్కే తిరిగి తన్నుతావా. ఆ భూమి ఎవరి పేరున రిజిస్టరయ్యిందో తెలుసా? ప్రతి సారీ ఇదొకటి నేర్చుకున్నాడు.

భద్రయ్య ఒక్కసారి హతాశుడయ్యాడు" ఇక తనకు మూడు నెలల కృషికి పైసకూడా రాదని గట్టిగా నిర్ణయించుకున్నాడు. తన కృషికి ఫలితంగా రాకపోతే పోనీ — టింబర్ డిపోలో వల్ల చెక్క అరువిచ్చిన బాకీతో సొమ్ము ఎలా తీర్చటం?

ఒక్కసారి దారు తెగిన వల్లే ఆపుకుంటూ కుమిలి పోయాడు.

చిన్నప్పటినుంచి ఆ స్థలాన్ని పేదలక్ష పంచుతామని ఎం. ఎల్. ఎ. ల దగ్గర నుండి

A hair darkener with a difference

Loma REGD.

darkens your hair with loving care

Loma, as it darkens your hair, cares for it, too! Not just a hair dye but an excellent hair dressing to keep your hair well-groomed with an exquisite fragrance, you'll always love. Unlike hair dyes, it's not just a colour 'coverup'. That's why, when the hair grows, LOMA does not allow grey hair to show at the roots.



Loma REGD.

the World's most trusted Hair Oil-Cum-Hair Darkner

Sole Distributors & Exporters:
M.M. KHAMBHATWALA,
Ahmedabad-1. (India)

స్టాకిస్టు:
కె. ఆర్ముగ మొదలియార్ అండ్ కం.,
బందరు వీధి, మద్రాసు-1.

మంత్రులు వరకూ చెప్తూనే ఉన్నారు. గ్రామీణ పేదల సంఘమని ఇటీవలే కొంతమంది సంఘంగా కూడా ఏర్పడ్డారు. వారా భూముల్ని ఆక్రమించుకోవాలని ప్రయత్నాలు కూడా చేస్తున్నారు. ఈ లోపు ఆ భూమి రామకృష్ణ పరమహంస గారి పేరున ఎలా రిజిష్టరు అయ్యిందో, ఎవరు చేశారో, ఎందుకు చేశారో భద్రయ్యకు ఎంత ఆలోచించినా అర్థం కాలేదు. భద్రయ్యలాంటి వాడికి అర్థం కాదు కూడా.

"నోరుమూసుకు పోరా కుక్కా. మా ఆస్తుల్ని మాత్రం చెప్పాపెట్టకుండా పంచుకు పోవచ్చు. మీరు చేసినదానికి మాత్రం పైసలతో లెక్కగట్టి మరీ ఇవ్వాలి." మరలా రామకృష్ణే ఆవేశంగా కేకేశాడు.

భద్రయ్యకు కన్నీళ్ళాగలేదు. ఆయ నష్టే నోరుమూసుకుని ఇవతలికొచ్చేశాడు. కానీ దుఃఖం ఆగలేదు. అసలు తనకు ఆ పాటిదిబ్బలు ఆయన పేరున రిజిష్టరు అయినట్లే తెలీదు. తను చేసిన అంత చిన్న పనికి అంత సహజంగా, నేర్పుగా అవసరాన్ని అడ్డంపెట్టుకుని అంత దెబ్బ తీయటమే భద్రయ్యకు ఆశ్చర్యం కలిగించింది. అప్పట్లో తనను పిలిచి అడిగి ఎంత పరిహారం ఇవ్వమంటే తన శక్తి మేరకు ఏదో ఒకటి చేసేవాడు. కానీ, ఇప్పుడు ఇలా ఉన్నపళంగా నిలబెట్టి అసాధ్యమైన పరిస్థితుల్లో ఈటెల్లాంటి మాటలతో నరాలు తెగ్గొట్టి అన్యాయం చేశాడు.

* * *

భద్రయ్య మొత్తంగా జరిగింది చెప్పి బావురుమని ఏడ్చాడు. దీపం గుడ్డిగా వెలుగుతుంది. ఒకరి ముఖాలు ఒకరికి అస్పష్టంగా మాత్రమే కనిపిస్తున్నాయి. బయట కూడా వెన్నెల స్పష్టంగాలేదు. బడ్జెట్ ప్రభావంతో ధరలు పెరిగి పిల్లల కందకుండా పోయిన చందమామ బిస్కత్తుల్లా నెల పొడుపు నాలుగో రోజు చంద్రుడు వెలా వెలా పోతున్నాడు.

గుంపులోంచి ఒక మనిషి అన్నాడు.

"అసలా భూమి ఆయన గారికి రిజిష్టరెప్పుడయ్యింది?"

"ఎప్పుడయ్యిందనేది కాదు. అసలది ఎలా అయ్యిందనేదే ఇప్పటి సమస్య" సన్నగా ఉన్న కుర్రవాడన్నాడు.

సన్నగా ఉన్న కుర్రవాడి పేరు రాజారావు. రాజారావు ఇటీవలే కాలేజీ విద్యను పూర్తి చేశాడు. ఉద్యోగం పూరికే దొరకదన్న ఉద్దేశ్యం ఉండటంచేత దాని తాలూకు ప్రయత్నాలేం చెయ్యలేదు. రెండెకరాల కొండ్ర మాత్రం ఉంది. ముసలితండ్రి చదువుకునే తమ్ముడూ ఉన్నారు. అమ్మ ఎప్పుడో చనిపోయింది. పెళ్ళికావాల్సిన చెల్లెలే వండి పెడుతుంది. ఆ అమ్మాయి పెళ్ళి చేసి, తను చేసుకోవాలనే సంకల్పంలో ఉన్నాడు.

ప్రభుత్వం పేదలకు బంజరు భూముల్ని పంచుతుందనేది వాస్తవానికి దగ్గరగా ఉండే విషయం కాదనీ, బంజరు భూములు ఆక్రమించాకే, గత్యంతరం లేని పరిస్థితుల్లో పట్టాలిచ్చి పేపర్లలో ప్రకటిస్తుందనేది కాస్త నిజానికి దగ్గరగా ఉండే విషయమనీ అతని ఉద్దేశం. ఆ ఉద్దేశాన్నే అక్కడి గ్రామ ప్రజలకు వివరించాడు. గ్రామీణ పేదల సంఘం అంటూ ఒక దాన్ని ఏర్పాటుచేశాడు. తన గ్రామంలో బంజర్లుగా పడి ఉన్న పాటిదిబ్బల్ని పేదలచేత ఆక్రమింపజేసి, కొందరికైనా గంజి మూడు పూటలా దొరికే ఏర్పాటు చేయాలనేది అతని సంకల్పం. పేదవారి కోర్కె కూడా అలాగే ఉండటంతో అంతా ఒక సంఘంగా ఏర్పడ్డారు.

ఆ పాటిదిబ్బలు ఎత్తు పల్లాలుగా అక్కడక్కడ నీరు నిండిన గుంటలుగా ఉన్నాయి. మొత్తం ఏభై, అరవై ఎకరాలదాకా ఉంటుంది. వాటిమీద తుమ్మ చెట్లూ, రకరకాల పిచ్చి చెట్లూ ఉన్నాయి. గ్రామంలోని పశువులన్నీ అక్కడే మేస్తుంటాయి. పంచాయితీ వాళ్ళు గడ్డి పాటలు పెడుతుంటారు. పచ్చగడ్డి రోజుల్లో మినహా విడి సమయాల్లో ఆ భూములకు పంచాయితీ అజమాయిషీ ఏం ఉండదు. ఎవరికి కావల్సిన పిచ్చిచెట్లూ, తుమ్మచెట్లూ వారు కొట్టుకుపోతూనే ఉంటారు. అక్కడి పేదలంతా కలిసి దాన్ని బాగుచేసుకుంటే తలా అర ఎకరం తప్పకుండా వస్తుంది. ఆ ఆశతోనే ఉన్న పేదలకు భద్రయ్య మోసుకొచ్చిన వార్త అశనిపాతంలా తగిలింది. రాజారావుకు చిరు చెమటలు పోశాయి. రాజారావుకు ఆ భూమి మీద ఏం ఆశ లేకపోయినా ప్రయాసతో కూడిందే అయినా ఒక మంచి పని చేద్దామనేది ఉద్దేశ్యం. ఆ భూముల్ని పేద లాక్రమించినందువల్ల గ్రామానికేం నష్టం లేదు. కాకుంటే పంచాయితీ వారికి కాస్తంత ఆదాయం పోతుంది. పశువులకు తిరగటానికి ఇంకా ఖాళీ ప్రదేశాలు చాలా ఉన్నాయి. పేదలకూ, మధ్యరకం రైతులకూ కాస్త మనస్పర్ధలు తలెత్తినా అవీ త్వరలోనే సమసిపోతాయి. కానీ ఇంకా పిట్ట పోరు మొదలు కాకుండానే పిల్లి మింగేసింది.

రాజారావుకు గొంతెండిపోయింది. కాస్సేపు మాటలు పెగల్లేదు. భద్రయ్య తన మూడు నెలల చాకిరీని ఏ విధంగా వస్తులుండి పని ముగించిందీ, చివరికి తిండి గింజల కోసం పెళ్ళాం మెడలో మంగళసూత్రాన్ని ఎలా అమ్మిందీ ఏకరువు పెడుతున్నాడు. అక్కడ గుమికూడిన ముప్పయి, నలభై మందీ శ్రద్ధగా వింటున్నారు.

కాస్సేపలా గడిచాక అంతా రామకృష్ణ పరమహంసను అడగాలని నిశ్చయించుకున్నారు. అలా అడిగినప్పుడు భూమి ఆయన దెలా అయ్యిందో తెలుస్తుంది. భద్రయ్య కేదైనా న్యాయం జరగటానికి అవకాశం ఉంటుంది!

* * *

లోనికి పోయిన రామకృష్ణ పరమహంస బయటికి వచ్చాడు. ఏదేదో ఆలోచించుకుంటూ ఒకరిముఖాలు ఒకరు చూసుకునేవారంతా ఒక్కసారి రామకృష్ణ ముఖం చూశారు. భద్రయ్యకు భయం భయంగా ఉంది. తన మూలంగా ఏం జరుగరానిది జరుగుతుందో అని మనసంతా ఆందోళనగా ఉంది.

"ఇంతకూ ఏమిటి?" మరలా రామకృష్ణే పెద్దగా అడిగాడు.

"మీ మీద దౌర్జన్యం చేయటానికి, మరేదో హింసను ప్రేరేపించటానిక్కానీ భద్రయ్య ఇంత మందిని వెంటేసుకు మీ భవంతి ముందుకురాలేదు. కరువుపడీ, చెక్క మొత్తంగా ఏదో టింబర్ డిపోలో

అరువేసే పని పూర్తి చేశా నంటున్నాడు. మీరు పని పూర్తి కాగానే దాని తాలూకు మనీ కూడా ఇస్తామని అన్నారట, ఒక్కసారి మీరే ఆలోచించండి" రాజారావు అన్నాడు.

"అవును, అప్పుడిస్తానన్నాను, కానీ నా చోట్లో తుమ్మచెట్టును వాడు కొట్టుకు పోయాడని తెలిసింది. అది పెరిగి పెద్దదయితే ఐదారొందల రూపాయల 'పేడు' తేలుతుంది. నేను చూసింది అది ఒక్కటే ఇంకా ఎన్ని ఇలా కొట్టుకుపోయాడో. ఈ విషయంలో నాకూ నష్టం జరిగింది. దీనికి ఏమంటారు?" వ్యంగ్యంగా చివరి మాటలు వత్తి పలికేసరికి అక్కడి వారికి కాస్త ఆశ్చర్యం కలిగింది. దానికి రాజారావు ఏం చెబుతాడో, అన్నట్టు అంతా రాజారావు వంక తిరిగారు.

"తుమ్మ పీక పోయిన సంగతి మీ కెలా తెలిసింది??" రాజారావు తొణక్కుండా అడిగాడు.

"మా జీతగాడు చెప్పాడు" నిర్లక్ష్యంగా రామకృష్ణ సమాధానం.

"అంటే మీకు ఆ భూమి తెలీదు, తుమ్మపీక తెలీదు."

"నాకు తెలియాల్సిన అవసరం లేదు, నా కింద పని మనుషులుంటారు."

'ఒక్క టాలోచించండి రామకృష్ణ గారూ. తమరు చదువుకున్నవాళ్ళు. వెనక వస్తువుకీ, వస్తువుకీ మార్పిడి జరిగేది. అప్పుడు వస్తువులకు విలువలు మనుష్యులు చేసిన శ్రమలే గీటురాళ్ళుగా ఉండేవి. రెండు గంటల కాలంలో తయారు కాబడ్డ వస్తువుకు రెండు రోజులు శ్రమ చేసి తయారైన వస్తువును ఇచ్చేవారు కాదు. . .'

"ఈ ఆర్థిక శాస్త్రమంతా నా కనవసరం." రామకృష్ణ విసిరినట్లు మాట్లాడి రెండడుగులు అటూ ఇటూ వేశాడు.

రాజారావు వింపాదిగా—

'మీ కనవసరమే కావచ్చు, కానీ ఇక్కడ చెప్పుకోవటం మా కవసరం. నాలుగు నెలల క్రితం ఆ భూములు మీవి కాదు. ఈ మధ్య ప్రభుత్వం మీ కెప్పు డిచ్చిందో, అసలది ఎలా సాధ్యమైందో కూడా ఇప్పుడు మిమ్మల్ని అడగటం లేదు. ఒక అన్యాయాన్ని అందరూ పూరు మెతానికిసమయోగించే శ్రమ జీవికి జరిగిన అన్యాయాన్ని ఇక్కడ గట్టిగా అడగదలుచుకున్నాం. ఏ గాలికి ఏ చెట్టు బీజం వచ్చి అక్కడ పడిందో మీకు తెలీదు. అసలావోటే మీకు తెలీదు. ఏ వర్షం చినుకు ఆ విత్తనం అంకురం బయలుపడటానికి దోహదం చేసిందో మీకు తెలీదు. అదెప్పుడు మొలకెత్తిందో ఎలా ఆకుల్ని తొడిగిందో కూడా మీకు తెలీదు. ఎన్ని ప్రకృతి బీభత్సాలకి అది మొక్కగా, చెట్టుగా ఎలా మారిందో, ఎన్నాళ్ళకి మారిందో కూడా మీకు తెలీదు. ఆ భూములు కొన్ని గుంట లెండు కయ్యాయో, కొన్ని మెరకలుగా ఎందుకున్నాయో కూడా మీకు తెలీదు."

"ఏమిటి వాదం కష్టం."

"ఉంది. ఇక్కడ భద్రయ్య ఎనిమిది కుర్రికీ, రెండు గ్రామాల్లకీ ఎంత శ్రమ పడిందో కేవలం భద్రయ్యకే కాకుండా ఏ మాత్రం ఆలోచించినా



మనందరికీ తెలుస్తుంది. ఈ మాదాయ నెలలా అతడెలా కష్టపడ్డాడో, ఎన్ని చెమట చుక్కలు రాల్చి వాటికి మెరుగులు దిద్దాడో, ఎన్ని సార్లు వస్తుంటున్నాడో, భార్య మెడలోని 'మంగళసూత్రం' అమ్మి ఆ వచ్చిన సొమ్ముతో సర్ది సర్ది పిల్లల కెలా అన్నం పెట్టాడో ఇక్కడ అందరికీ తెలుసు.

ఈ అందరికీ తెలిసిన మాదాయ నెలల శ్రమకు మీకు తెలీని తుమ్మ పీక ఎలా సరిపోతుందో, ప్రకృతి పెంచిన ఆ మొక్క అసలు మీ దెలా అవుతుందో నాకు చెప్పండి?" రాజారావు స్పష్టంగా అని రామకృష్ణ సమాధానం కోసం కాస్సేపు ఎదురు చూశాడు.

రామకృష్ణ మనుషుల రాజారావు అడిగిన తీరుకు కొంచెంగా ఆశ్చర్యపోయాడు ఇప్పుడు సరిగా సమాధానం చెప్పకపోతే వ్యవహారం చెడుతుందని గ్రహించాడు.

"ఆ భూమిలో ఏదైనా మొక్క పెరుగుతుంటే ప్రతీ క్షణం ఎవడైనా కాపలా కూర్చుని లెక్కిస్తాడా ఎలా వచ్చిందీ, ఆకు లెలా తొడిగిందని గమనిస్తాడా? ఏమిటి మావ్వు చెప్పేదాని కర్థం? గొర్రెల్లా మమ్మల్ని ఉన్నారంటే వచ్చారే—వాళ్ళకి చెప్పు ఆ సంగతులు." సౌమ్యంగా మాట్లాడాలనుకుంటూనే ఆవేశంగా అనేశాడు.

"అవును వీళ్ళంతా గొర్రెలే ఓ కసాయి దొపిడీ వర్గ సాయాన తలలు పెట్టి మీకు క్షణ క్షణం

అమాయకంగా మారుతున్న మూగ జీవాలు! కానీ ఒక్క విషయం రామకృష్ణ గారూ! వారిలో ఉంది గొర్రెల స్వభావమే కానీ వారు మాత్రం గొర్రెలు కాదు. ఆ స్వభావం వారిలో నశించిన రోజున, ఈ ప్రపంచమంతా వారికి తెలిసిన రోజున మీరూ మాటలు రావు."

రాజారావు తాపీగా చెప్పేసరికి రామకృష్ణ తెల్లబోయాడు. ఏదో గుర్తు వచ్చి శాంతించాడు. కులాసాగా లోనికి పోయాడు. ఒక పది నిమిషాలు అక్కడి వాతావరణం ప్రశాంతంగా ఉంది.

సునీత అక్కడి కొచ్చిన మనుష్యులకు కనిపించకుండా వంట గదిలో ఉండి మాటలు వింటూ నిలబడింది. తన భర్త ఆ సమయంలో ఎలా ప్రవర్తిస్తాడో అని ఆరాటపడే స్థితిలో పడింది. వాళ్ళతో పేచీ వద్దనీ, ఎంతో కొంత ఇచ్చి పంపమని సలహా ఇవ్వాలనుకుంది. అందుకు తోచినట్లు చెయ్యటం తప్ప తన సలహా ఎప్పుడూ వినడనే గమనించి మెదలకుండా అక్కడి వంటమనిషికి ఏదో పన్లు చెప్తూ ఉండిపోయింది.

బయటి జనం ఈ పది నిమిషాలు శిలాప్రతిమల్లా కదలకుండా ఉండిపోయారు.

భద్రయ్య మనసులో భయమూ, నిరాశా అవహించి ఏమిటో ఆలోచనగా తయారవటం రాజారావు గమనించాడు.

ఉపాయంగా రామకృష్ణ మనుషుల మనిషి

వెత్తంగా విసుక్కుంటూ ఒక విధంగా బయటకొచ్చాడు. వచ్చీ రావటంతోనే — "వూ... ఏమిటి భద్రయ్యా? ఇంకా— ఏం చెప్పమంటావు?" అంటూ అడిగాడు. ఆ మాటలు ఆయన నోటి నుండి వచ్చేసరికి అక్కడి మనుష్యులు అందరికీ ఆశ్చర్యం వేసింది. అంతా ఒకరి ముఖాలు ఒకరు చూసుకున్నారు.

భద్రయ్య చేతులు కట్టుకుని, నవ్వి, తేరుకుని "కాయ గదా, సారీ ఇవ్వండి బాబూ" అంటూ తలవంచిన గొంతుకతో తడబడుతూ అన్నాడు.

"ఇదే—ఎంతంటున్నావ్?"

"కాయితం పదకొండు వందల రూపాయలదాకా అయిందయ్యా—సారీ ఈ మూడు నెలల నుండీ తమరి ఇష్టమొచ్చినంత ఇవ్వండి—"

రామకృష్ణ పరమహంస చకచకా లోపలికి పోయాడు. పదిహేను వందల రూపాయలు తీసుకొచ్చి అక్కడి మనుష్యుల ముందే లెక్కేసి భద్రయ్య చేతిలో పెట్టి, "మర్యాదగా చెప్తున్నాను. ఇకముందు ఎవరైనా సరే ఆ పాటి దిబ్బల జోలికి పోయారంటే ఏం జరగాలో అదే జరుగుతుంది. ఇది ఈనాడే కాదు—ఎప్పటి నుంచో మాట" అని బిగ్గరగా అంటూ లోపలికి పోయాడు.

రాజారావుకి పరిస్థితి అగమ్యంగా తయారయింది. రామకృష్ణ పరిస్థితీ, ప్రవర్తనా గమ్మత్తుగానూ, విచిత్రంగానూ తోచింది. మొన్నటిదాకా పంచాయితీ అజమాయిషీ క్రింద ఉన్న భూమి ఎప్పటి నుండో ఆయనదెలా అవుతుందో, అసలీ చర్య కర్థమేమిటో ఎంత ఆలోచించినా అంతు పట్టలేదు.

అప్పటి సమస్యకు ఏదో విజయం లభించినట్టు అందరి ముఖాల్లోనూ ఉత్సాహం కనబడింది. భద్రయ్య అందరివంకా కృతజ్ఞతగా చూస్తున్నాడు. రాజారావు దగ్గరకొచ్చి "పోదామా బాబూ" అన్నాడు. ఏదో భయంకర జంతువు వెంటబడి ప్రాణాపాయాన్ని కల్పించినప్పుడు ఎవరో అడవి మనిషి అడ్డుపడి రక్షించినప్పుడు ఎవరికైనా ఎంత ఆనందం కలుగుతుందో అంత ఆనందమూ భద్రయ్య ముఖంలో కనిపిస్తోంది కానీ రాజారావు ముఖంలో ఏ భావమూ లేదు— నిర్లిప్తంగా— "వెళ్దాం పదండి" అన్నాడు.

వారంతా గేటు బయటికొచ్చారు.

## 4

"అయ్యో! మీకు తెలీదు. ఏం సాధించాం దీనివల్లంటూ రామకృష్ణగారు అడుగుతున్నారు. ఇంకా సాధించాల్సింది చాలా ఉందని మాత్రమే అంటున్నాను. మొన్న ఇంటి ముక్కాలి పీట దెబ్బ తిన్నప్పుడు నేను భద్రయ్య ఇంటికి పోయాను. వాళ్ళ ఇంటి ముంగిలి పాకకు విటారంగా ఉన్న తుమ్మ గుంజలున్నాయ్. ఎక్కడివిరా ఇవి— వంకర లేకుండా ఇంత తిన్నగా ఉన్నాయి అంటూ అడిగాను. పాటి దిబ్బ మీది తుమ్మ పీక బాబూ అంటూ సమాధానం చెప్పాడు. అంతకు ముందే ఆ పాటి దిబ్బల్ని ఈ గ్రామంలో ఉండే పేదలు, ఈ పిల్లవెధవ రాజారావు నాయకత్వంలో ఆక్రమించటానికి ఉద్యుక్తులవుతున్నారని విన్నాను. ఈ ఉద్రేకాన్ని ఆపకపోతే

> **ఇతరుల చూపులే మనల్ని నాశనం చేస్తాయి.**
>
> —ఫ్రాంక్లిన్

గ్రామానికి అరిష్టం జరుగుతుందని గట్టిగా విశ్వసించాను.

పేదలకు పాటలా? ప్రభుత్వానికి ఎందుకు ఇంగితం నశిస్తుందో అర్థం కావటం లేదు. పల్లకీ మోసే బోయీలకి పల్లకీలో చోటిస్తే ఇంక అది ఎలా కదులుతుంది? ఎవరు మోస్తారు? బోయీల్ని కూర్చోబెట్టి రాజు మోయాలా? ఆలోచించండి.

వాళ్ళ చేతుల్లో భూములుంటే మీరు పిలవగానే పొలాల్లోకి పనికి రారు. వాళ్ళవి పెట్టుకుంటూ నాటేసుకున్నాకే తమరికి పనికొస్తారు— అందుకని..."

మాటలు మధ్యలో ఆపి కరణంగారు ముక్కుపొడుం పీల్చాడు. తను చెప్పే మాటలు శ్రద్ధగా వింటున్న ఆ వూరి పెద్ద రైతుల ముఖాలు మరోసారి పరిశీలించాడు. తనేదో సాధిస్తున్నాన్న ఆనందం ఆయన ముఖంలో స్పష్టంగా కనిపించింది. రాత్రి పదకొండు గంటల్ని సూచిస్తూ రామకృష్ణ పరమహంసగారి భవంతిలోని గోడ గడియారం గంటల్ని మోగించటం మొదలు పెట్టింది.

గంటలన్నీ మోగాక కరణంగారు మొదలెట్టాడు. తెల్లని విద్యుత్ బల్బు కాంతిలో ఆయన ముఖాన కుంకుమ బొట్టు ఎర్రగా స్పష్టంగా కనిపిస్తోంది.

"ఏమన్నాసరే — ఆ భూమిని రేపో, ఎల్లుండో వాళ్ళు ఆక్రమించకముందే అది మీదని నలుగురికీ తెలిసేట్టు చెయ్యాలి. అందుకు దప్పు వేయించటమో, వెట్టి చేత కేక వేయించటమో అయితే అంత సమంజసంగా ఉండదు. కరణమూ, మునసబూ నలుగురూ కలిసి కుట్ర చేశారనుకుంటారు. భద్రయ్య మీ ఇంటికి కుర్చీలూ, డ్రాయర్లూ మోసుకుని రావటం చూశాను. అవి అటు పట్నం పోవటమూ, ఇటు భద్రయ్య ఇంటికి పోవటమూ చూశాను. తమరిని కలిశాను—విషయం వివరించి, తుమ్మ పీక ఆధారంగా ప్రస్తుతానికి డబ్బులు జరిమానా పెట్టి, నాలుగు తిట్టమని చెప్పి పోయాను. తమరందుకంగీకరించారు.

ఆ రాత్రి భద్రయ్య ఏడుస్తూ నా ముంగిట్లోకి వచ్చాడు. రాజారావుకీ, వాడి లంగా ముఠాకీ చెప్పితే ప్రయోజనముంటుందని చెప్పాను. వాడలాగే చెప్పుకున్నాడు. వారందరికీ తెలిసింది అయితే వారంతా ఇలా కట్టకట్టుకు వస్తారనుకోలేదు. మరి మనం అనుకున్నది అనుకున్నట్టు జరగలేదు. పోలీసులు రాలేదు. ఫోను తీగెలు వూరి బయట తెగి ఉన్నాయి. అందుకే తమరు రెండుసార్లు లోనికి వచ్చి ఫోను చేసినా అది పలకలేదు. మీరు రెండోసారి ఫోను మీద ప్రయత్నం చేస్తున్నప్పుడే మీ భవంతి వెనుక మార్గం గుండా నేను ప్రవేశించి, విషయం శ్రుతి మించేట్టు ఉందనీ, రాజారావు ఏదయినా అఘాయిత్యం చేయిస్తాడేమోననీ, అది జరక్కుండా మనీ మొత్తంగా ఇచ్చేయమన్నాను. తమరంగీకరించి ఇచ్చారు. ఇలా వారు రాగానే మనీ ఇచ్చారనుకోండి. విజయం ఏదో సాధించినట్టు ముందు వారి దారిన వారు పోతారు. ఈలోగా కరణంగారు ఆగిపోయి కాస్సేపు పరిశీలనగా చూశాడు. రామకృష్ణ పరమహంస కల్పించుకుని— "బాగానే ఉంది—భద్రయ్య సమస్యతో వూరు మొత్తంగా సంచలనం బయలుదేరింది. ఈ రాజారావు ముఠాఅంతా అది నాదే అనుకుంటున్నారు. అయినా వాళ్ళు తెగించి ఆక్రమించారనుకోండి—మనం ఏం చేయాలి?" అని ప్రశ్నించాడు.

అదే సమయానికి పనిమనిషి టీపాయ్ మీద పది కప్పుల టీని ఒక పెద్ద ప్లేటులో అమర్చిపెట్టి పోయింది. ఒక టీ కప్పును కరణంగారు అందుకుని మెల్లగా 'సిప్' చేశాడు.

"షుగర్ చాల్లేదు" అన్నాడు. కరణంగారి మాటలు విని రామకృష్ణ పరమహంస పనిమనిషికి కేక వేసి "పంచదార పట్టుకురమ్మ"న్నాడు.

వెంటనే కరణంగారి ముఖంలో ఏదో ఆలోచన తళుక్కుమని మెరిసింది. ఒక్కసారి లేచి నిలబడ్డాడు. అంతా ఏమిటన్నట్టు ఆయన వంక చూశారు.

"ఆక్రమించాక మనం ఏమీ చెయ్యలేం— ఆక్రమించకముందే చెయ్యాలి!" ఇది తెలుసుకోని... అలా సరే. అయిదు రోజులకు మంత్రిగారు మన తాలూకా వస్తున్నారా?" కరణంగారు అనగానే 'వస్తున్నారు'— అంటూ రామకృష్ణ సమాధానమిచ్చాడు.

"ఈలోగా 'షుగర్' ఫ్యాక్టరీకి మీరు [illegible] షేర్లు ప్రకటించండి. ఆయన్ను తీసుకొచ్చి 'నామక' శంకుస్థాపన చేయించి, బోర్డు కట్టించండి—ఫినిష్! ఇక ఆ చోటు జోలికి ఎవ్వరూ పోరు" అంటూ చతికిల పడ్డాడు.

"దానికి చాలా తతంగం కావాలండీ. అప్లికేషనూ, పరిశీలనా, పర్మిషనూ, సెక్యూరిటీ—ఇంకా—ఇంకా" రామకృష్ణ ఏదో చెప్పబోయాడు. కరణంగారు వారించి—"ఆగండి—చాలా తతంగం అయితే అది షుగర్ ఫ్యాక్టరీనే అవుతుంది. మంత్రిగారు మన చేతిలో మనిషి కాబట్టి ఇది నామకం మాత్రమే— ఈలోగా భూముల్ని ఆక్రమించాలన్న వారి ఆవేశమూ, ఆశా అన్నీ చల్లారిపోతాయి. తర్వాత అది క్రమేణా మనకే చెందుతుంది. ఏమంటారు?" అన్నాడు.

దానికి అక్కడివారు ఏమీ అనలేదు. కరణంగారి ఆలోచనకు చాలా మెచ్చుకున్నారు. పాటిదిబ్బ నేల పేదల పరం కాకుండా ఉండటంలో ఆయన నిర్వహించిన పాత్ర అక్కడ అందరికీ నచ్చింది.

* * *

అనుకున్న ప్రకారం ఒక వారం రోజులకి ఆ పాటి దిబ్బల స్థలం చుట్టూ ఇనుప తీగెలు వేయబడ్డాయి. మంత్రిగారొచ్చి షుగర్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేశాడు రామకృష్ణ పరమహంస భార్య పేరున 'సునీతా షుగర్ ఫ్యాక్టరీ ప్రయివేట్ లిమిటెడ్' అనే బోర్డు పాతబడింది.

ఈ హటాత్ పరిణామం అర్థంగాక అక్కడి పేదలంతా బిక్క మొఖం వేశారు.

ఈ విషయంలో పూర్వాపరాల్ని ఆలోచించేందుకు రాజారావు తన మిత్రుల్ని కలిసేందుకు పట్నం పోయాడు. ✱